అధికారులకు ఫిర్యాదు చేసిన ఉపాధి కూలీలు

ఉపాధి డబ్బులు రావడంలేదని అడుగుతున్న కూలీలు

హన్వాడ, ఆగస్టు5: ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు రెండునెలలుగా వేతనాలు అందకపోవడంపై 'నమస్తే తెలంగాణ'లో వార్త ప్రచురితమైంది. కూలీలు సోమవారం గ్రామీణ పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, కలెక్టర్ విజయేంద్ర బోయి దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి హాజరుకావడంతో వారి దృష్టికి తీసుకెళ్లారు. రెండు నెలల నుంచి డబ్బులు రాకుంటే ఎలా అని ప్రశ్నించారు. స్పందించిన అనితా రామచంద్రన్ వారంరోజుల్లో అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.

చిట్టెం నర్సిరెడ్డి విగ్రహ పునఃప్రతిష్ఠాపన పనులు ప్రారంభం

ట్యాంక్‌బండ్ వద్ద చేపట్టిన పనులు

మక్తల్, ఆగస్టు 5: మక్తల్ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి విగ్రహ పునఃప్రతిష్ఠాపన పనులను సోమవారం ప్రారంభించినట్లు మక్తల్ భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలం ఉన్న స్వర్గీయ నర్సిరెడ్డి 2005 ఆగస్టు 15న నక్సల్స్ కాల్పుల్లో మరణించారని, ఆ మహనీయుని విగ్రహాన్ని మక్తల్ కూడలిలో ఏర్పాటు చేయగా 167 జాతీయ రహదారి విస్తరణలో భాగంగా స్వర్గీయ నర్సిరెడ్డి విగ్రహాన్ని స్వచ్ఛందంగా తీయడం జరిగిందన్నారు. మళ్లీ విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం మక్తల్ ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేస్తున్న క్రమంలో సోమవారం పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈనెల 26న స్వర్గీయ నర్సిరెడ్డి జయంతి సందర్భంగా విగ్రహ ప్రారంభం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జుట్ల శంకర్, జయ రాములు, జగ్గలి తాయప్ప తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కోయిల్‌సాగర్ నీటిసరఫరా

ఎడమకాల్వ ద్వారా నీరు వస్తున్న దృశ్యం

దేవరకద్ర, ఆగస్టు 5 : మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వ ద్వారా నీటి సరఫరా కొనసాగుతుంది. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా నీటి ఆయకట్టు రైతుల కోసం విడుదల చేసిన నీటి విడుదల కొనసాగుతుంది. మండలంలోని కోయిల్‌సాగర్, నాగన్నపల్లి, చిన్నరాజమూర్, పెద్దరాజమూర్, నాగారం, బస్వాపూర్, నార్లోనికుంట, బల్సుపల్లి, గూరకొండ, పెద్దగోప్లాపూర్ తదితర గ్రామాల కు చెందిన రైతులు ఆయకట్టు కింద రైతులు వరిసాగు చేసున్నారు. అదేవిధంగా చిన్న చింతకుంట, మరికల్, ధన్వాడ మండల రైతులు కూడా వరిసాగు ముమ్మరంగా చేసుకుంటున్నారు. దీంతో ప్రాజెక్టు ఆయకట్టు రైతులు పొలాలు సిద్ధం చేసుకొని వారంరోజుల వరినాట్లు వేసుకుంటున్నారు.

పోలీసులపై చర్యలు తీసుకోవాలి

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 5: చోరీ నేపథ్యంలో దళిత మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్, సీఐటీయూ, ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, డిమాండ్ చేశారు.

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS06FG-0668	JOHN DEERE 5050 D	2023
2.	TS07FA-3537	INNOVA CRYSTA 2.8 ZX AT DIESEL 7 SEATER	2016
3.	AP27TX-1878	MAHINDRA BOLERO PICK UP	2014

పై వాహనములు తేదీ: 6-08-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: భూత్పూర్ ఆటో మాల్ యార్డ్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 | Ziauddin Mohd 9949237303

JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING Estd.1997
(Accredited by NAAC – UGC Autonomous Institution)
Affiliated to JNTUH, Hyderabad. Approved by : AICTE & Govt. of Telangana
Mahabubnagar-509001 (Non-Minority) www.jpnce.ac.in
ADMISSION NOTIFICATION
FOR B.TECH CATEGORY 'B' (MANAGEMENT SEATS - 30%) FOR 2024-25

Course	CSE	AIM	CSD	ECE	EEE	CIVIL	MECH
Intake	120	120	60	60	60	30	30
Seats	36	36	18	18	18	09	09

Application forms can be submitted through online www.jpnce.ac.in or offline at the college office. The last date for submission of filled in Applications is 14-08-2024. Admissions will be made as per the guidelines of Telangana Council of Higher Education. For Further details
Contact : 8886680025/17/12
Date:05-08-2024 Sd/- PRINCIPAL

'పర్యావరణం-పచ్చదనం' మనందరి కర్తవ్యం

- కలెక్టర్ విజయేంబిర బోయి

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్ తదితరులు

ఊట్కూర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 5: పచ్చదనం పర్యావరణం మనందరి కర్తవ్యమని కలెక్టర్ విజయేంబిర బోయి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్‌లోని స్టేడియం ప్రధాన ముఖద్వారం ఎదుట 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జానకితో కలిసి కలెక్టర్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వరకు షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమాన్ని ప్రణాళికతో నిర్దేశించిన పనులు చేపట్టాలన్నారు. అంతకు ముందు అంబేద్కర్ కూడలి మీదుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వరకు నిర్వహించారు. కళాశాలలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్, ఎస్పీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డీవైఎస్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కలెక్టర్, ఎమ్మెల్యే

ఊట్కూర్, ఆగస్టు 5: స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు ర్యాలీని ప్రారంభించారు. ఊట్కూర్‌ను ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి పిలుపునిచ్చారు. బిజ్వారంలో అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కల్యాణి, ఎంపీడీవో ధనుంజయగౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం నిర్మల, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, ఆగస్టు 5 : మొక్కలు నాటడమే కాదు వాటిని పరిరక్షించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం సందర్భంగా స్థానిక వ్యవసాయమార్కెట్ యార్డు నుంచి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీనివాసులు, డీఈ చందు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్,ఆగస్టు 5 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి సమాజంలోని ప్రతిఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం 10వార్డులో ప్రారంభించి మాట్లాడారు. అనంతరం భారీర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ సురేందర్‌రెడ్డి,పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకుందాం

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 5 : ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉంటూ పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకుందామని నినదిస్తూ అడ్డాకులలో భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులతోపాటు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కాగా మూసాపేటతో పాటు, నిజాలాపూర్, సంకలమద్ది, కొమిరెడ్డిపల్లి, జానంపేట, వేములలో గ్రామ సభలు నిర్వహించారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం' ర్యాలీ

మరికల్, ఆగస్టు 5: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయం నుంచి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం చెన్నప్ప, కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఆగస్టు 5: ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో సాయిప్రకాశ్ కోరారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో తాసీల్దార్ సింధుజా పాల్గొన్నారు.

గ్రామాల్లో ర్యాలీలు

కృష్ణ, ఆగస్టు 5: మండలంలోని ముడుమాల, కున్సి, గుడెబల్లూర్‌తో పాటు అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు సోమవారం ర్యాలీలు నిర్వహించారు.

కానుకుర్తిలో ర్యాలీ..

దామరగిద్ద, ఆగస్టు 5: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి డీఆర్‌డీవో అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి రెడ్డి, పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, మాజీ ఎంపీటీసీ బస్వరాజ్ పాల్గొన్నారు.

భాగస్వాములు కావాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 5: స్వచ్ఛదనం పచ్చద నం కార్యక్రమాలను విజయవంతం చేయాలని అదనపుకలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీని మున్సిపల్ చైర్పర్సన్ అనసూయతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ సునిత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జక్లేర్‌లో ర్యాలీ

మక్తల్, ఆగస్టు 5: మక్తల్ మండలంలోని జక్లేర్‌లో సోమవారం అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జాన్‌సుధాకర్, ఎంపీవో, అధ్యాపక బృందం ఉన్నారు.

దేవరకద్రలో

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఆగస్టు 5 : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని పంచాయతీ అధికారులు, కార్యదర్శులు కోరారు. కౌకుంట్ల, చిన్నచింతకుంట అన్నిగ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఆగస్టు 5: మండలంలో స్వచ్ఛదనం-పచ్చదనంలో సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎంఈవో మంజూలాదేవి, సీఐ ఆదిరెడ్డి, కమిషనర్ రాజయ్య పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, ఆగస్టు 5: మండల కేంద్రంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి పద్మ ప్రారంభించారు. అలాగే అన్ని గ్రామాల్లో మొదటి రోజు ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాములు, తాసీల్దార్ నాన్యా నాయక్, ఎస్సై విక్రమ్, ఎంపీవో భద్రునాయక్, సింగిల్‌విండో చైర్మన్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

త్వరలో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

ర్యాలీ నిర్వహిస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

- డీజీఎం వెంకటేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 5: బీఎస్ఎన్ఎల్ (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) సేవలు ప్రజలకు మరింత మెరుగ్గా అందించేందుకు ర్యాలీ చేపట్టినట్లు మహబూబ్‌నగర్ బీఎస్ఎన్ఎల్ డీజీఎం వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి క్లాక్‌టవర్, పాత బస్టాండ్‌మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే 4జీసేవలను అతి తక్కువధరకే అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రైవేట్ నెట్‌వర్క్‌కు దీటుగా ప్రొడక్ట్ ఇమేజ్‌తో పాటు మనుగడను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. గతంతో పోల్చుకుంటే రోజురోజుకూ బీఎస్ఎన్ఎల్ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సుజాత, హుస్సేన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏజీఎం వీరభద్రరావు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తా

రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

బాలానగర్, ఆగస్టు 5: నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం బాలానగర్, రాజాపూర్ మండలాల్లో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్లెపల్లి నుంచి మన్నెగూడతండా మీదుగా గోరిగడ్డతండా వరకు రూ.3.20 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

జడ్చర్లలో శంకుస్థాపనలు..

జడ్చర్ల, ఆగస్టు 5: నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తామ ని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రారంభించారు. కార్యాలయం ఆవరణలో మొక్కలునాటారు. నిర్మాణానికి భూమిపూజ చేశారు. శంకరాయపల్లితాండ నుంచి మాటుబండతాండ వరకు రూ.కోటి 74లక్షలతో, బండమీదిపల్లి నుంచి శంకరాయపల్లితాండ వరకు రూ.68లక్షలతో నూతనంగా వేస్తున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

పాఠశాలలో సీలింగ్ ఫ్యాన్ చోరీ

మహ్మదాబాద్, ఆగస్టు 5: మండల పరిధిలోని నంచర్ల ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సీలింగ్ ఫ్యాన్‌ను ఎత్తుకెళ్లారని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తెలిపారు. దుండగులు గది కిటికీ ఇనుప చువ్వలను తొలగించి ఫ్యాన్‌ను ఎత్తుకెళ్లారని తెలిపారు. గ్రామ కార్యదర్శి శ్యాం సుందర్, ఇన్‌చార్జి హెచ్ఎం బీంరెడ్డి గదిని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇంట్లో షార్ట్ సర్క్యూట్

మాగనూరు, ఆగస్టు 5: షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిస్థాయిలో కాలిపోయిన ఘటన నేరడగంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వడ్డే వెంకటమ్మ దివ్యాంగురాలు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం దివ్యాంగుల మీటింగ్ ఉండడంతో వెళ్లింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వెంకటమ్మ ఇంట్లో నుంచి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించి ఫోన్ చేసి చెప్పారు. హుటాహుటిన ఇంటికి చేరుకున్న ఆమె తలుపు తెరిచి చూడగా బీరువాలోని బట్టలు, రూ.లక్షా యాభై వేల నగదు, ఐదు గ్రాముల బంగారు, ఇతర సామగ్రి మొత్తం కాలిపోయింది. దాదాపు మూడు లక్షల పైనే ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎస్సీ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

మిడ్జిల్, ఆగస్టు 5: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేవెళ్ల సభలో ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు. సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని తాసీల్దార్ రాజునాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లాఅధ్యక్షుడు తిరుపతి ఉన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఆగస్టు 5: ప్రతిదళిత కుటుంబానికి రూ.12లక్షలు ఇవ్వాలని బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. సోమవారం తాసీల్దార్ కార్యాలయం వద్ద ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాలవర్ధన్‌గౌడ్, జగదీశ్ ఉన్నారు.

జాతీయస్థాయి కరాటేలో మక్తల్ విద్యార్థులు

ట్రోఫీని అందుకుంటున్న మక్తల్ విద్యార్థులు

మక్తల్, ఆగస్టు 5: జాతీయస్థాయి కరాటే పోటీల్లో మక్తల్, నారాయణపేట విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారని శాలంబిన్ ఉమర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ రాష్ట్రంలోని న్యూ గాజువాక విశాఖపట్నంలో ఈనెల 4వతేదీన మూడో జాతీయస్థాయి కరాటే పోటీల్లో మక్తల్, నేరడగం, నారాయణపేట విద్యార్థులు జాతీయస్థాయి కరాటేలో ప్రతిభ కనబరిచారని, తెలంగాణ గ్రాండ్ చాంపియన్‌షిప్ ట్రోఫీని అందుకుంటున్నారని తెలిపారు. కరాటేమాస్టర్లు అంజన్‌ప్రసాద్, మహమ్మద్ సలీం, అశోక్, అనిల్‌ను అభినందించారు.

ఘనంగా రంగనాయకస్వామి పల్లకీసేవ

రంగనాయకస్వామి పల్లకి సేవ

దేవరకద్ర, ఆగస్టు 5 : మండలంలోని వెంకటాయపల్లిలో సోమవారం శ్రావణమాసం సందర్భంగా స్వామివారి పల్లకి సేవను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా ఊరేగించారు. మొదటి సోమవారం స్వామివారి విగ్రహంతో రచ్చకట్ట దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగించి గుట్టపై పల్లకి సేవలో తీసుకువెళ్లి అఖండదీపం వెగించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దీంతో ఆలయంలో నెలరోజుల పాటు అఖండ భజనలు నిర్వహిస్తారు. ఈ నెల రోజులపాటు గ్రామంలో మాంసం, మద్యంకు గ్రామస్తులు దూరంగా ఉంటారని తెలిపారు. శ్రావణ మాసం చివరిరోజు రథోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఆర్టీసీకార్గో సేవల్ని వినియోగించుకోండి

కార్గోసేవల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏటీఎం ఇషాక్

భూత్పూర్, ఆగస్టు 5 : ఆర్టీసీకార్గో సేవల్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని మెదక్, మహబూబ్‌నగర్ జిల్లా అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇషాక్ కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలో సత్తూర్ సత్యయ్యగౌడ్ ఇంట్లో కొత్తగా టీజీఎస్ ఆర్టీసీకార్గో కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ప్రతిపల్లెకు బస్సు నడుపుతుంది. దీంతో ఈ సేవల్ని తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రాలకు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, పృథ్వీరాజ్, శరత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మక్తల్, ఆగస్టు 5: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మక్తల్ మండలం సంగంబండ సమీపంలో సోమవారం చోటుచేసుకున్నది. మక్తల్‌లోని ఫంక్షన్ హాల్ లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి సంగంబండ రిజర్వాయర్‌లో లెఫ్ట్‌కెనాల్ పక్కన ముళ్లపొదలో శవమై తేలాడు. వ్యక్తి మృతి విషయమై మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డిని వివరణ కోరగా, వాస్తవమేనన్నారు. కారణాలు తెలియదని చెప్పారు.

మహిళా చట్టాలపై అవగాహన

మాగనూర్, ఆగస్టు 5: మండలంలోని వడ్వాట్‌లోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మహిళా చట్టాలపై షి టీం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ పోలీసులు బలరాజు, సమీనా, చెన్నయ్య మాట్లాడుతూ... ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీనంబర్స్ 1930, 108, 100, 112 లకు ఫోన్ చేయాలని కోరారు.

నేటినుంచి సామాజిక తనిఖీ

నవాబ్‌పేట, ఆగస్టు 5: మండలంలోని అన్ని గ్రామాల్లో నేటి నుంచి ఉపాధిహామీ 14వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎంపీడీవో జయరాములు తెలిపారు. సోమవారం సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మన్ పర్సన్ సంతోశ్‌కుమార్, ఎస్ఆర్పీ నర్సయ్య పాల్గొన్నారు.

'కాలుష్య కారక పరిశ్రమ వద్దు'

నవాబ్‌పేట, ఆగస్టు 5: మండలంలోని కాకర్జాల గ్రామ శివారులో నెలకొల్పతలపెట్టిన మనోహర్ మినరల్స్ ప్రయివేట్ లిమిటెడ్ కాలుష్యకారక పరిశ్రమను నెలకొల్పవద్దని కోరుతూ గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పరశురాములు, శ్రీకాంత్, విష్ణు ఉన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

నవాబ్‌పేట, ఆగస్టు 5: కారుకొండ గేట్ వద్ద సోమవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని కేసునమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. డ్రైవర్ బొజ్జలింగం, యజమాని జహంగీర్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు.

సీజ్ చేసిన ఇసుక మాయం

మాగనూరు, ఆగస్టు 5: మండలంలో సీజ్ చేసిన ఇసుక మాయమైన ఘటన వర్కూరులో సోమవారం చోటుచేసుకున్నది. గ్రామస్తులు కొందరు అక్రమంగా ఏడు టిప్పర్ల వరకు ఇసుకను డంపు చేసి ఉండడంతో గుర్తించిన అధికారులు ఇసుక చుట్టూ ముగ్గు పరిచి, ఆరునెలల కిందట సీజ్ చేశారు. ఆదివారం రాత్రి ఏడు నుంచి ఎనిమిది ట్రాక్టర్ల వరకు ఇసుకను తరలించారని సమాచారం.

ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 5:ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, సమస్యలు తెలుసుకున్నారు. మొత్తం 39దరఖాస్తులు వచ్చినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో మధుమోహన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు

అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు అదజేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 5: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఎంపాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు కనీస వేతనం అమలుపరిచి పర్మినెంట్ చేయాలని, మహిళా కార్మికులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజావాణికి 82 అర్జీలు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 5: సమస్యలను పరిష్కరించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చి